## దళిత హక్కుల పోరాట సమితి

# రాష్ట్ర అధ్యక్షులుగా బందెల నర్సయ్య

- రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సలిగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలిగా రత్నకుమారి ఎన్నిక
- ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లకోసం ఉద్యమిస్తాం : బందెల నరయ్య





**శామ్, ఏప్రిల్01(కెరటం ప్రతినిధి)** దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ఎఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కొత్తగూడెం, రుద్రంపూర్ ఏరియాకు చెందిన సీనియర్ నాయకులు బందెల నర్సయ్య ఎన్నికయ్యారు. ఇదే ప్రాంతానికి చెందిన సలిగంటి శ్రీనివాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, లక్ష్మి దేవిపల్లి మండలం శేషగిరినగర్కు చెందిన కె.రత్నకుమారి ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైంది. ఇటీవల హైద్రాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో జరిగిన రాష్ట్ర మహాసభలో వీరిని ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో ముగ్గురికి జిల్లా నుంచి కార్యవర్గంలో స్థానం లభించింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బందెల నర్సయ్య మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో రజర్వేషన్ల అమలుకోసం దశలవారి ఉద్యమాలు చేపడతామన్నారు. అదేవిదంగా సబ్లన్ నిధులు ఇతర శాఖలను మల్లించకుండా చర్యలు చేపట్టాలని, దళితబంధు పథకం ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న అవినీతి అక్రమాలను నివారించేందుకు ఎంపిక ప్రక్రియను ఎమ్మెల్యేల నుంచి తొలగించి కలెక్టర్లకు అప్పగించాలని డిమాండ్ చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలనలో దళితులపై దాడులు హెచ్చుమీరుతున్నాయని, ఎన్ని రక్షణ చట్టాలు చేసినా వాటిని అతిక్రమిస్తూ మతోన్మాద దాడులలకు పాల్పడుతున్నారన్నారు. సాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు దాటినప్పటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దళితులకు ఉండటానికి ఇల్లు, చేసుకోవడానికి పని దొరకని పరిస్థితి నెలకొందన్నారు. రిజర్వేషన్ల రద్దుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, దళిత, గిరిజనులంతా మేల్కోని మోడీ ప్రభుత్వంపై తిరగబడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభ ఆమోదించిన తీర్మాణాలపై దశలవారి ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

# రామవరంలో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం



**శామ్, ఏప్రిల్01(కెరటం ప్రతినిధి)** కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవరం గ్రామ పరిసర ప్రాంత ప్రజల లబ్ది కొరకు గౌతమ్ఖని ఓసి ఈసి కండిషన్ లోని కమ్యూనిటీ డెవలప్మెంట్లో బాగంగా రామవరం సివిల్ ఆఫీసు ప్రాగణంలో ఆర్ఓ ప్లాంట్ (మినరల్ వాటర్ ప్లాంట్)ను రూ.10లక్షల వ్యయంతో నిర్మించడం జరిగినది. ప్రాంగణంలో ఆర్ఓ ప్లాంట్ (మినరల్ వాటర్ ప్లాంట్)ను కొత్తగూడెం ఏరియా జి.ఎం. జక్కం రమేష్ ప్రారంబించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జి.ఎం మాట్లాడుతూ రామవరం గ్రామ పరిసర ప్రాంత ప్రజలు ఈ ఆర్ఓ ప్లాంట్ (మినేరోల్ వాటర్ ప్లాంట్) వాటర్ ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జి.ఎం జక్కం రమేశ్తో పాటుగా కొత్తగూడెం ఏరియా మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, టిబిజికెఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఎస్ ఓ టు జిఎం శ్రీ రమేశ్, ఏ.జి.ఎం (సివిల్) టి.సూర్యనారాయణ ఏ.జి.ఎం (పర్సనల్) పి. సామ్యూల్ సుధాకర్, మేనేజర్ ఎన్విరాన్మెంట్ టి. సత్యనారాయణ, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమణ రెడ్డి ఈఈ (సివిల్) రాజారాం సీనియర్ పి.ఓ. జి.సుధాకర్, మధుకర్, రాజరత్నం, మర్రి శ్రీను, సూరిబాబు, రాం కుమార్, సత్యనారాయణ, గౌస్, నాగేశ్వరరావు, రామవరం గ్రామస్తులు, రామవరం సివిల్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.





## విద్యార్థులు ఉన్నత శిఖరాలు

# అధిరోహించాలి

- ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న
- విద్యుత్ శాఖ ఆర్టిజన్ జేఏసీ జిల్లా చైర్మన్ జర్పుల రాజేందర్ నాయక్
- సొంత ఖర్చులతో 40మంది విద్యార్థులకు పెన్నులు, ఫ్యాడ్లు పంపిణీ



**శామ్, ఏప్రిల్01(కెరటం ప్రతినిధి)** విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని విద్యుత్ శాఖ ఆర్టిజన్ జేఏసీ జిల్లా చైర్మన్ జర్పుల రాజేందర్ నాయక్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకుల పల్లి మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 40 విద్యార్థినిలను తన సొంత డబ్బులతో ఫ్యాడు పెన్ను పెన్సిల్లను భద్రాద్రి కొత్తగూడెం విద్యుత్ శాఖ ఆర్టిజన్ జేఏసీ చైర్మన్ జర్పుల. రాజేందర్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని, విద్యార్థులు చదువులో రాణించి రాబోవు కాలంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఓ. బి.సంతు, ధరావత్ పార్వతి, మాలోతు జ్యోతి, లక్ష్మి, సీత తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

### పాల్వంచ పట్టణ అధ్యక్షుడుగా కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవం



**శామ్, ఏప్రిల్01(కెరటం ప్రతినిధి)** పాల్వంచ పట్టణ స్వచ్ఛ భారత్ అధ్యక్షుడుగా కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ ను డ్రైవర్లు,డ్రైవర్ హెల్పర్ అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ పట్టణంలో స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,డ్రైవర్ హెల్పర్లు తెల్లవారు జామున నుంచే డ్యూటీలో ఎక్కి చాలీచాలని జీతాలతో జీవినం సాగిస్తున్నామని,ఎవరికీ సమస్య వచ్చిన ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,పట్టణ అధ్యక్షుడిగా కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,ఉపాధ్యక్షుడుగా యమ్మన మల్లికార్జున రావు,ప్రధాన కార్యదర్శిగా బర్ల నాగరాజు,సహాయ కార్యదర్శిగా కంచర్ల హుస్సేన్, కోశాధి కారులుగా కంపెల్లి రాము,కాకటి నాగేంద్రబాబు లను ఏకగ్రీవంగా ఎన్ను కున్న తోటి డ్రైవర్లకు,హెల్పర్లకు ప్రవీణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్యాకేజింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన గ్రాన్యూల్స్ కన్స్యూమర్ హెల్త్ ఇంక్



**హైదరాబాద్, ఏప్రిల్01(కెరటం ప్రతినిధి)** గ్రాన్యూల్స్ ఇండియా యున్కెటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని మాన్సాస్, వర్జీనియాలో తన గ్రాన్యూల్స్ కన్స్యూమర్ హెల్త్ (జిసిహెచ్) స్టెప్-డౌన్ అనుబంధ సంస్థ ద్వారా ప్యాకేజింగ్ కేంద్రాన్ని ప్రారంభించింది. 79,000 చదరపు అడుగుల సువిశాలమైన విస్తీర్ణంలో ఈ కేంద్రం ఏర్పాటైంది మరియు యూ.ఎస్. మార్కెట్లో ప్రిస్క్రిప్షన్ మరియు ఓవర్-ది-కౌంటర్ ప్రొడక్ట్లను ప్యాకేజీ చేయడానికి మరియు రవాణా చేయడానికి ప్యాకేజింగ్ యూనిట్లు మరియు పరిశుభ్రమైన రూమ్లు ఇందులో ఉన్నాయి. ఈ కేంద్రం ఇటీవల జీరో 483 అబ్జర్వేషన్లతో యూఎస్ ఎఫ్డిఏ ఆమోదాన్ని పొందింది. అమెరికాలో భారత రాయబారిగా పనిచేస్తున్న తరన్జిత్ సింగ్ సంధు ఈ అత్యాధునిక కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రెసిడెంట్ అంబాసిడర్ (రిట్కెర్డ్) అతుల్ కేషప్ బీ సెలెక్ట్ యూఎస్ఎ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, శ్రీ జస్జిత్ సింగ్ బీ కన్స్యూమర్ హెల్త్కేర్ ప్రొడక్ట్స్ అసోసియేషన్, ప్రెసిడెంట్, స్కాట్ మెల్విల్లే మరియు ప్రిన్స్ విలియం కౌంటీ, కౌంటీ ఎగ్జిక్యూటివ్, క్రిస్ షార్టర్ తదితరులు హాజరైనారు.

“గ్రాన్యూల్స్ కన్స్యూమర్ హెల్త్ ప్యాకేజింగ్ కేంద్రం మా సరఫరా గొలుసు సామర్ధ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది అలాగే మా ప్రతిస్పందన సమయాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఈ కేంద్రం వలన వినియోగదారులకు వేగంగా సేవలను అందించడానికి అలాగే కొరతలో ఉన్న క్లిష్టమైన ప్రిస్క్రిప్షన్ ప్రొడక్ట్ల కోసం లీడ్ టైమ్లను తగ్గించడానికి వీలు కలుగుతుంది”. అని గ్రాన్యూల్స్ ఇండియా, చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి అన్నారు.

నూతనంగా ఏర్పాటైన ఈ యూ.ఎస్. ప్యాకేజింగ్ కేంద్రం ద్వారా సరఫరా గొలుసుతో పాటు కంపెనీలో వివిధ దశలను నియంత్రించే వ్యాపార ఏర్పాటును కలిగివున్న అతికొద్ది ఔషధ కంపెనీలలో గ్రాన్యూల్స్కు ఒకటిగా నిలిచింది. గ్రాన్యూల్స్ తన యూఎస్ ప్యాకేజింగ్ కేంద్రంలో సుమారు 12.5 మిలియన్ యూ.ఎస్. డాలర్లను పెట్టుబడిగా పెట్టింది.